
# కసి




-ఇచ్ఛాపురపు రామచంద్రం

పేషెంట్లు లేకపోవడంతో, మెడికల్ జర్నల్ అందుకుంది డాక్టర్ హేమ. ఆమెకు పేషెంట్లు తక్కువా, పేమెంట్లు ఎక్కువా. ఎందుకంటే ఆమె స్పెష లైజేషన్, ఎస్.డి.టి. అంటే సెక్స్ డిటర్మినేషన్ టెస్టులు. అంటే.. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ. పుట్టబోయేది ఆడో మగో చెప్పి వూరుకోదు. పేషెంట్లు కోరితే గర్భస్రావం కూడా ఏర్పాటు చేస్తుందామె తన హాస్పిట ల్లోనే. ఆ పనులకు తెలివిగా చట్టబద్ధతను కూడా కల్పిస్తుంది.

ఈ రోజుల్లో చాలా మంది దంపతులు నెలల తరబడి సస్పెన్సుని భరించలేనివారే. పుట్టబోయేది ఆడో మగో ముందుగానే తెలుసుకోవాలని ఆరాటపడేవారే. అలాగే చాలామంది పుట్టబోయేది స్త్రీ శిశువని తెలిస్తే గర్భస్రావం చేయించుకునే వారే. అలాంటి పనులకి ఫీజు ఎక్కువ ముడుతుంది కదా సహజంగానే? టెస్ట్‌చేసే లాబొరేటరీ కూడా ఆమెదే. ఆమె హాస్పిటల్లోనే. 'డి.ఎస్.సి. అండ్ హెమరేజ్' అనే ఆ ఆర్టికల్ కొత్త కొత్త కోణాలనూ బయటపెడూతూంటే ఆమె చాలా కుతూహలంగా చదువుతూ ఆ వ్యాసంలో మునిగిపోయింది. కొన్ని నిముషాలకే స్వింగ్ డోర్ శబ్దం.

ఏకాగ్రత భంగంకాగా... పుస్తకంలోంచి తలెత్తి అటుచూసింది. మరుక్షణం ఆమె పెదవుల మీదకి వృత్తిపరమూ వ్యాపారాత్మకమూ అయిన చిరునవ్వు ఉరికింది. పలకరింపుగా "గుడ్ మాణింగ్ డాక్టర్".

అతనితో పాటున్న ఆమె చేతులు జోడించి సమస్కరించింది. ఇద్దరినీ కూర్చోమన్నట్లు సైగ చేసింది డాక్టర్.

"మా రిపోర్టు వచ్చిందా డాక్టర్!" అతని కంఠంలో ఎంతో ఆత్రుత. అడుగుతూనే అతను తమ కార్డ్ అందించాడు. డాక్టర్ ఆ కార్డు చూసి. అతని కేమీ చెప్పకుండానే ఇంటర్ కమ్ తీసింది. మాట్లాడింది.

"ఒక్క అరగంటలో పంపుతామంటున్నారు. లాబ్ వాళ్లు."

"అరగంటా!" కుర్చీలో అసౌకర్యంగా కదిలాడు. "ఎలా? నాకు అర్జంట్ పనుంది. వెళ్లాలే. సరే.. డాక్టర్! రిపోర్టులో ఆడపిల్ల అనివొస్తే అబార్షన్ చేసెయ్యండి. ఏమీ ఆలోచించకండి. రమ్య నాకు టెలిఫోన్ చేస్తుంది. ఏం రమ్యా?" అంటూ ఆమెవేపు చూశాడు. ఆమె అలాగే అన్నట్లు తలూపింది. అతను వేగంగా వెళ్లిపోయాడు. "ఐ విష్ యు ఎ మేల్ బేబీ..." అన్న డాక్టరు మాటలు అతనికి వినపడి ఉంటే. అతను థాంక్స్ చెప్పేవాడే. అతను వెళ్లిపోయాడని నిర్ధారించుకుని... "బట్ ఐడోంట్ విష్ ఎ మేల్ బేబీ..." అంది రమ్య గొణుగుతున్నట్లుగా.

డాక్టర్‌కి అనుమానమొచ్చింది. తను సరిగానే విన్నదా రమ్యమాటలు? ఇప్పుడా కన్సల్టింగ్‌రూమ్‌లో వీళ్లిద్దరే ఉన్నారు. రమ్య ఒక్కసారా గది నంతటినీ కలియజూసింది. డాక్టర్ హేమ రమ్యనే పరిశీలనగా చూడసాగింది. ఆమె చాలా అందంగా ఉంది. కాని.. ఆ అందంతో ఏదో విభిన్నత. కలకత్తా కాళిలాటి అందం. అందంలో ఆగ్రహం. తుఫాను ముందరి ప్రశాంతత... బద్దలవబోయే ముందు అగ్నిపర్వతం, క్రోధం నిండిన సౌందర్యం.

"మీరే మన్నారూ రమ్యా?"

"ఐ డోంట్ విష్ ఎ మేల్ బేబీ— అన్నాను."

"అర్థం తెలిసే అన్నారా అలా?"

ఆమె మాటలు వినిపించుకోకుండా. "డాక్టర్! యిప్పుడు యిక్కడ.. మనిద్దరికీ ఏకాంతము ప్రయివేసీ ఉంటాయా?" అడిగిందామె.

"వైనాట్? మీరీ గదిలోంచి వెళ్లేవరకూ మరో పేషెంటుని ఎంతమాత్రమూ లోపలికి పంపరు. అది ఈ హాస్పిటల్ క్రమశిక్షణ. ఆ విషయంలో మీకు సందేహాలక్కరలేదు. ఇంతకీ మీరెందుకడిగారూ అలా?"

"మీతో కొంచెం మాట్లాడాలి. పర్సనల్‌గా..."

"దానికేం? చెప్పండి" అంది కుర్చీలో కొంచెం ముందుకి వొంగుతూ.

"ఒక కోరిక, ప్రార్థన."

"ఏమిటి?" ఆశ్చర్యంగా చూసింది డాక్టరు.

"నాకోసం. మీరు రిపోర్ట్‌ని మార్చాలి." ప్రార్థిస్తున్నట్లే అంది.

అర్థంకానట్లు చూసింది హేమ. "రిపోర్టింకా



మీ ఆయన ఇంట్లో ఉన్నారే?చిన్న పని ఉన్నది
లేరు బయటకు వెళ్ళారు.
ఎందుకలా అబద్దాలు చెబుతారూ...బట్టలుతికే శబ్ద వినిపిస్తుంటే మా ఆయన ఊరెళ్ళారు... నావీ నాలుగు బట్టలున్నాయి

పి.అవంతి
నూజివీడు

రాలేదుగా.. పుట్టబోయేది ఫిమేల్ బేబీయో మేల్ బీబీయో తెలియనే తెలియదుగా.."

"తెలిసేందుకేముంది? ఐతే ఆడ.. లేకపోతే మగ. అంతే కద? నేను కోరుతున్నది. పుట్టబోయేది మగశిశువైతే రిపోర్టులో ఆడశిశువనీ, నిజంగా పుట్టబోయేది ఆడశిశువైతే రిపోర్టులో మగ శిశువనీ— ఉండాలని."

"ఎందుకూ అలా?" అయోమయంగా చూసింది రమ్యవేపు.

"ఎందుకంటే ... పుట్టబోయేది మగ శిశువయితే అబార్షన్ చేయించుకుందామని..."

"వాట్!? మగశిశువయితేనా? కాని. మీవారు.. ఆడశిశువైతేనే అబార్షన్ అన్నారుగా?"

"అందుకే."

ఈమె పిచ్చిది కాదు కద అని అనుమాన మొచ్చింది డాక్టరుకి.

"ఏమిటి మీరనేది?"

"చూడండి మాడమ్, మీరు కేవలమూ డాక్టర్ ఐతే నన్నర్థం చేసుకోలేరు. మీరు స్త్రీ కూడా అయితేనే నన్నర్థం చేసుకోగలరేమో. మళ్లీ చెబుతున్నాను. నేను పొరపాటు పడడంలేదు."

"పుట్టబేయేది మగబిడ్డయితేనే గర్భస్రావం చేయించుకోవాలని నాకోరిక."

డాక్టరు ఆలోచనలో పడింది. ఈ కేసు విచిత్రంగానూ అసాధారణంగానూ ఉంది. ఈమె కోరికవెనక అంతరార్థమేమిటో?

"అందరూ మగబిడ్డనే కోరుకునే ఈ రోజుల్లో... మీరు మగబిడ్డని వొద్దనుకోడం వింతగా ఉంది. అబ్బాయి వొద్దని అమ్మాయే కావాలని కోరుకునే వారీ దేశంలో ఎవరో తెలుసా? కళావంతులు. ఎందుకంటే.. ఆ కులంలో స్త్రీలే సంపాదిస్తారు కనుక." అనేశాక నాలుక కరుచుకుంది. తను ఆ మాట అని ఉండకూడదనుకుంది. కాని... అప్పటికే.

"నో. నేను వేశ్యనీ, వ్యభిచారిణినీకాను..." అంటూ అరిచింది రమ్య అవమానంతో ఆమె ముఖం ఎర్రబడిపోయింది.

"సారీ.. వెరీ సారీ.. నా ఉద్దేశం అదికాదు. ఊరికే లోకరీతి చెప్పానంతే. అది వొదిలెయ్యండి. ఊఁ. మీరేం చేస్తుంటారూ?"

"గృహిణిని.." సగర్వంగా చెప్పింది రమ్య.

"మీవారు మగ శిశువుని కోరుకుంటూంటే.. మీరేమో ఆడపిల్ల కావాలనుకుంటున్నారెందుకని?" మృదువుగా.. బుజ్జగిస్తున్నట్లే అడిగింది డాక్టర్.

"మగ శిశువయితే అతను తెగసంతోషించేస్తాడు. అందలమెక్కినట్లే ఆనందపడిపోతాడు. అతనికే ఆనందమూ సంతోషమూ దక్కకూడదు. ఆడపిల్ల పుడితే అతను క్రుంగిపోతాడు. అంతులేని విచారానికి గురవుతాడు. నాకు కావలసిందంతే. అతనానందిస్తే నాకు బాధ. అతను బాధపడితే నాకానందం. ఆయనెంత దిగులుపడితే నాకంత సంతోషం."

త్రుళ్లి పడింది హేమ. చూడబోతే భర్తంటే ఈమె కపరిమితమయిన ద్వేషంలాఉంది. ఎందుకనో? ఆమెని తరచి చూడాలనిపించింది. మాటలలో పెట్టి ఆమె మనసులోని మూటలను తెలుసుకోవాలనిపించింది.

"భారత స్త్రీ భర్తకి దుఃఖాన్ని చెడునూ కోరుకోకూడదు కదా?"

"భర్త కూడా భారత పురుషుడైతే.."

"మీ వారు తాగుతారా?"

"ఉహూఁ."

"వివాహేతర సంబంధాలు పెట్టుకుని పరస్త్రీలతో తిరుగుతుంటారా?"

"నాకు తెలిసినంతవరకూ అలాటివిలేవు."

"శాడిస్టా? మిమ్మల్ని శారీరకంగా కాని మానసికంగా కాని హింసిస్తుంటారా?"

"అహ." అంటూ అడ్డంగా తలూపింది రమ్య.

"మరెందుకూ మీశ్రీవారి మీదంత ద్వేషం?"

రమ్య ఆలోచనలో పడ్డట్లు ఒక్క నిముషం నిశ్శబ్దంగా ఉండిపోయి. "అది చెప్పాలంటే... మీరు నాకొక భరోసాయివ్వాలి. వాగ్దానం చెయ్యాలి." అంది.

"ఏమని?"

"మనిద్దరిమధ్యా జరిగిన సంభాషణ మనిద్దరి మధ్యే— రహస్యంగాఉంటుందని. ఎవరికీ... ముఖ్యంగా మా వారికి తెలియదనీ... మీరు చెప్పరని."

"ష్యూర్ అది మెడికల్ ఎథిక్స్ కూడా మన మాటలు —నేనెవరికి చెప్పను" వాగ్దానం చేస్తున్నట్లే అంది డాక్టర్.

"అందరూ మగబిడ్డనే కోరుకునే ఈ రోజుల్లో... మీరు మగబిడ్డని వొద్దనుకోడం వింతగా ఉంది. అబ్బాయి వొద్దని అమ్మాయే కావాలని కోరుకునే వారీ దెశంలో ఎవరో తెలుసా? కళావంతులు. ఎందుకంటే.. ఆ కులంలో స్త్రీలే సంపాదిస్తారు కనుక." అనేశాక నాలుక కరుచుకుంది. తను ఆ మాట అని ఉండకూడదనుకుంది. కాని... అప్పటికె[.

"చిత్తశుద్ధితో మరొకమాట కూడా చెప్పండి మీరు డాక్టరా? స్త్రీలా?" ఒక క్షణం పాటు డాక్టర్ కామె ప్రశ్న అర్థం కాలేదు. అర్థమయ్యాక "నేను పుట్టడం స్త్రీగా పుట్టాను తప్ప డాక్టర్‌గా కాదు. పుడుతూనే డాక్టర్‌గా పుట్టలేదు. పుట్టిన పాతికేళ్ల తరువాత డాక్టర్‌నయ్యాను. అంచేత నేను మొదట స్త్రీని తరువాతే డాక్టర్‌నీ."

"ఇది ఎందుకడిగానంటే. నా బాధనీ,,, నాలోని ఆవేదననీ... కసినీ... మరో స్త్రీయే అర్థం చేసుకోగలదని"

"నాలో స్త్రీత్వం ఉంది. నేను మిమ్మల్ని బాగానే అర్థం చేసుకోగలనని ఆశిస్తున్నాను."

"పురుషుడికి జన్మనిచ్చేదెవరు?"

"ఇంకెవరు? స్త్రీయే నవమాసాలూ మోసీ ప్రసవ వేదననుభవించి ప్రసవగండందాటి పురుషుడినయినా స్త్రీనయినా కనేది స్త్రీయే.

"ఆ శిశువుని పెంచి పెద్ద చేసేదెవరు?"

"స్త్రీయే తన రక్తాన్ని క్షీరంగా మార్చి... సకల సపర్యలూ చేసి పిల్లలను పెంచేది స్త్రీయే. మాతృమూర్తి అయిన స్త్రీయే. బుద్ధిగా చెప్పిందామె. రమ్య అడుగుతూంటే తను జవాబులు చెప్పడం ఆ డాక్టరుకి కొత్తగానూ ఉంది. సరదాగానూ ఉంది.

"స్త్రీయే లేకపోతే పురుషుడికి పుట్టుకా, పెంపకమూ లేవు కదా?"

"లేనట్లే."

"మగవాడికోరిక తీర్చేది, అతనికి సుఖమిచ్చేవీ?" ఎవరన్నట్లు చూసింది.

"నిస్సందేహంగా స్త్రీయే."

"మరి. అలాటి స్త్రీని పురుషుడు ఎలా చూస్తున్నాడు? డాక్టర్. మన మిద్దరమూ స్త్రీలం. సృష్టిలో. దేముడి సృష్టిలో మనం స్త్రీలం. దేశ జనాభాలో సుమారుగా సగం మనం. సృష్టికి మూలం స్త్రీలు. సౌందర్యానికి సుఖాలకు ఆలంబనా ఆధారమూ మనం. మగాడికి అన్నంపెట్టేదీ, అనునయించేదీ ఆడవాళ్లమైన మనం. ఒక్క ముక్కలో —మగవాడి జీవితమూ జీవితానందమూ మన స్త్రీలలోనే ఉంది. స్త్రీ లేనిదే పురుషుడే లేడు. అతను బీజమైతే మనం క్షేత్రం, ఎవరో ఏదో చెప్పవచ్చుగాక పురుష పక్షపాతబుద్ధితో, కాని సృష్టికి బీజమెంత ప్రధానమో

సృష్టికి బీజమెంత ప్రధానమో క్షేత్రము అంత ప్రధానమే. విద్యావంతుడినైపోయాననీ, నాగరీకుడునైపోయాననీ పురోభివృద్ధి సాధించేశానని విర్రవీగుతున్న నేటి పురుషుడు స్త్రీ అవసరాన్నీ, విలువనీ విస్మరించి స్త్రీపట్ల క్రూరుడూ కృతఘ్నుడు అయిపోతున్నాడు. నానాటికీ స్త్రీని పుట్టకుండానే మాతృగర్భం లోనే మట్టుపెడుతున్నాడు. వీలయితే" రమ్యకంఠంలో ఆవేశంతో పాటే ఆవేదన కూడా. హేమ ఆమె ఎర్రబడిన ముఖాన్ని చూస్తూంది చిత్రంగా.

"మీరు పేపరు చదువుతుంటారా? ఐమీన్ న్యూస్‌పేపర్..."

"ఆఁ... ఓ ఇంగ్లీష్ పేపరూ, తెలుగు వార్తాపత్రికా వస్తాయి మా ఇంటికి, ఒకసారాగి.

"రమ్యా! మీరు విమెన్స్‌లిబ్బా?" అడిగింది మెల్లిగా.

"నేను మొదట ఏ లిబ్బూ కాదు. మానవతావాదమే నచ్చేది నాకు. కాని జీవితాన్ని చూస్తూంటే, సమాజపు తీరుతెన్నులని పేపర్లలో చదువుతూంటే నా ఆలోచనలలోనూ దృక్పథంలోనూ ధోరణిలోనూ చాలా మార్పు వచ్చేసింది. నాకే తెలిసిపోయేంతమార్పు- మచ్చుకి కొన్ని పేపర్‌కటింగులు..." బ్యాగులోంచి తీయబోయింది.

"నేను చదవక్కర్లేదు, మీరు చెప్పండి. మీరు చెబుతూంటేనే బాగుంది నాకు."

"మగవాడి తల్లి స్త్రీ. చెల్లి స్త్రీ. చెలి స్త్రీ నెచ్చెలి స్త్రీ అది విస్మరించి మగాడు స్త్రీ పట్ల ఎలా ప్రవర్తిస్తున్నాడో చూడండి" అంటూ న్యూస్‌పేపర్‌లోని శీర్షికలో డాక్యుమెంటరీ లో కామెంట్రీ చదువుతున్నట్లు భావస్ఫోరకమైన కంఠంలో చెప్పసాగింది రమ్య.

"పుట్టబోయేది స్త్రీ శిశువని తెలిస్తే గర్భస్రావం చేయించే దంపతుల సంఖ్య పెరుగుదల"

"ఆరునెలల పసిపాప మీద అమానుషంగా అత్యాచారం."

"పదేళ్ల బాలికని సామూహిక మానభంగం చేసిన నరరూపరాక్షసులు."

"మైనర్ బాలిక మానం దోచుకున్న ముసలికాముకుడు,

"తనతో సహకరించలేదని లేడీ టీచర్‌పై యాసిడ్ పోసిన మగ హెడ్మాస్టరు."

"ఆఫీసుల్లో పెరిగిపోతున్న లైంగిక వేధింపులు."

"ఒంటరి స్త్రీని బలాత్కరించారు జులాయిమూక."

"కళ్లు తెలియని కామంలో కన్నతల్లి మీదే అత్యాచారం చేసిన సుపుత్రుడు."

"పుట్టింటి నుంచి డబ్బుతేలేదని —భార్యని హత్య చేసిన ధనపిశాచి." అని చదువుతున్నట్లు చెబుతున్న రమ్య కంఠంలో ఎంతో ఆవేదన... బాధ... క్రోధం... కసి.

"ఇంక చాలు" అంది హేమ వినలేనట్లూ ఆపమన్నట్లు."

"అర్థమయిందా మాడమ్? ఇవి ఈనాటి మగాడు. ఈవ్‌టీజర్... శాడిస్ట్.. రేపిస్ట్ మర్డరర్... అన్ని దుర్గుగాలూనూ."

"కాని... మీవారు..."

"వీరూ మగాడే. మాడమ్, నన్ను పెళ్లి చేసుకుందు కాయనెంత కట్నం వొడికారో తెలుసా?"

"ఎంత?"

"లక్ష! అక్షరాలా లక్ష రూపాయలు మరి అతను —పుట్టబోయేది అమ్మాయయితే గర్భస్రావం చేయించుకోమన్నదెందుకో తెలుసా? అమ్మాయంటే న్యూసెన్స్ అటు ఆడపిల్ల పెంపకం కాస్ట్లీ అట. తలనొప్పట. ఆడపిల్ల బట్టలు ఖరీదు. నగలు చేయించాలట. అమ్మాయికి పెళ్లి చేయాలంటే లక్షలకి లక్షలు ధారధారపొయ్యాలిట. అదీ అసలు బాధ. నన్ను పెళ్లి చేసుకుందుకు తమ కట్నం వసూలు చేస్తూంటే మేము పడిన బాధో! అప్పుడు తెలియలేదు. కాబోలు మానవుడికి మగపిల్లడయితే ప్లసూ్సా ఆడపిల్లయితే మైనసూ్సా అనుకునే నీచపురుషుడే నా మొగుడూను. అతని వేషమూ భాషా చూసి మోసపోకండి. అమ్మ పుట్టిల్లు మేనమామకెరుక కాదోకాని —భర్త సత్తువా, సంస్కారమూ భార్యకి మాత్రం ఖచ్చితంగా ఎరుకే. గర్భం ధరించింది నేను. ఐనా నా గర్భస్రావం మీద నిర్ణయం అతనిది! కనీసం నా ఉద్దేశమయినా అడుగకుండా తనే నిర్ణయంచేశాడా అహంభావి. భార్యని మనసున్న మనిషిగా చూడని ఆ అహంకారికి శిక్షపడాలి. రేపు తనమ్మాయి పెళ్లికి లక్షలకొద్ది కట్నమివ్వవలసి వొచ్చి అతను బాధపడుతూంటే, గిజగిజలాడుతూంతే గిలగిలకొట్టుకుపోతుంటే అది... క్యాసీన్‌హై!" ఆమె ముఖంలో ఎంతో ఆనందం ఆ ఊహకే.

హేమకి నవ్వు వచ్చింది జాలీ వేసింది. కొడుకు చావకూడదు. కోడలుముండమొయ్యాలి అని కోరుకునే అత్తగారి హ్రస్వదృష్టే కనిపించిందా మీకు రమ్యలో.

కట్నమంటేనే ఇవ్వడానికి బాధగా ఉండేది. తీసుకుందుకు మహా బాగుగా ఉండేవీ కదా" భారంగా నవ్వింది —ఏడవలేక నవ్వినట్లు.

"నన్ను పెళ్లి చేసుకుందున తను కట్నం తీసుకుని నన్నెంత అవమానించాడో! వరకట్నం విషయంలోనే కాదు, అనేక విషయంలో మగజాతి మన స్త్రీజాతి నవమానిస్తూనే ఉంది. అణగదొక్కుస్తూనే ఉంది. అధఃపాతాళానికి తుంగ దొక్కేస్తూనే ఉంది. ఇరవయ్యొకటో శతాబ్దంలో కడుగుపెట్టే ప్రపంచంలో —స్త్రీల ఉండనిస్తారో ఉండనివ్వరో పురుషులు! నాకనుమానమే. మన స్త్రీ జాతినింతగా యిన్నివిధాలుగా అన్యాయం చేస్తున్న పురుషజాతి మీద మన స్త్రీలం ఎదురు తిరగొద్దు! పగ తీర్చుకోవొట్టాద్దూ? ప్రతీకారం చేయొద్దూ? మనము చీము రక్తమూ కల మానవజాతికి చెందిన వాళ్లమే కదా? ఒక పథకం ప్రకారం మన మీద మగజాతి చేస్తున్న కుట్రని మన శాయశక్తులా ఎదుర్కోవొద్దూ? ఆవేశంగా అడిగిందామె. ఆ కంఠంలో ఎంతో కసి.

"ఎదుర్కోవలసిందే. కాని దానికి, రిపోర్టుని తారుమారు చేయడానికి సంబంధం..."

"నా చేతిలో ఉన్నది నేను చేయాలని మరో నీచుడయిన, స్త్రీ జాతికి శత్రువయిన మగాణ్ని ఈ ప్రంపచంలోకి రాకుండా చేసి మగజాతి మీద నా కక్ష తీర్చుకోవాలని, రిపోర్టులో మగశిశువని ఉంటే —అతను అబార్షన్ చేయించువద్దన్నాడుగా. తీరా నేను ఆడపిల్లని కనేసరికి అతను ముఖం అప్పుడంలా మారిపోతుంది. అది నా విజయమే కదా! ఇలా జరగాలంటే మీరు రిపోర్టుని తారుమారు చేస్తేనే సాధ్యం."

"మీరు సూటిగా మీవారి నెదుర్కొని ఆడపిల్లనైతేనే కంటానని" చెప్పి సాధించలేరా అన్నట్లు చూసింది హేమ.

"అది అసాధ్యం. ఇంట గెలవగలిగే మాటయితే రచ్చకెందుకెక్కుతాను మీముంగదు?"

"కాని ఇలాగ... మగవాళ్లు ఆడ శిశువులని ఆడవాళ్లు మగశిశువలనీ పిండదశలోనే చంపుకుంటూ పోతే సృష్టి ఏమౌతుంది? నాశనమైపోమా?" ఆరాటం వెలిబుచ్చింది.

"నాశనమనేవి కుళ్లిపోయిన ఈ సమాజం సమూలంగా నాశనమైతేనే నవసమాజ నిర్మాణం సాధ్యమౌతుంది. ఆ కొత్త సమాజంలోనయినా స్త్రీ కూడా మనిషిగా గుర్తించబడుతుందనీ, స్త్రీ పురుషులు ఆ గర్భశత్రువుల్లోకాక మనుషుల్లా, సమాన విలువలతోనూ సహృదయంతోనూ మానవత్వంలోనూ స్నేహితుల్లా మంచిగా మనుగడ సాగించగలవనీ ఆశిద్దాం. ఈ విప్లవానికి అంకురార్పణ నేనే చేయాలని ప్రగాఢ కాంక్ష. ఇంతవరకూ గర్భస్థపిండం ఆడ అయితే గర్భస్రావం తీస్తున్నమీకు. ఆ పిండం మగ అయితే మట్టుపెట్టడానికి అభ్యంతరమేమిటి? కష్టమేమిటి? ప్లీజ్ డాక్టర్. స్త్రీ జాతికి మగవాడి మీద తీర్చుకోబోతున్న ఈ పగకు. మీరు సహకరించరూ? సాటి స్త్రీకి చేయూతనివ్వరూ?" ఉద్రేకంగా ఆవేశంగా ఉద్వేగంగా అడుగుతున్న రమ్యని చూస్తూ నిశ్చేష్టురాలైపోయింది హేమ. సరిగ్గా అదేక్షణంలో వచ్చింది రిపోర్ట్. ఆమె కోరినట్లు అబద్ధపు రిపోర్టు రాస్తే వృత్తిధర్మానికపచారం. అలా రాయకపోతే —జాతికి ద్రోహం.

ఏం చెయ్యాలా అని ఆలోచనలో పడింది డాక్టర్ హేమ. తన కర్తవ్యమూ, సధర్మమూ ఏమిటా అని ఆలోచించసాగింది. రమ్య తనవేపే ఆత్రంగా చూస్తుంటే.